సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తట్టు నారాయణ

జహీరాబాద్, జనవరి 19 : అత్యవసర పరిస్థితుల్లో చికిత్స పొందిన నిరుపేదలకు సీఎం సహాయ నిధి ఎంతో భరోసానిస్తుందని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తట్టు నారాయణ అన్నారు. ఆదివారం జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు ఆదేశాల మేరకు స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండలంలోని హుగ్గెల్లి, ఖాసీంపూర్, చిరాగ్ పల్లి, దిడిగి, బూర్దిపాడ్, మల్చేల్మా, అర్జున్ నాయక్‌తాండ తదితర ప్రాంతాలకు చెందిన లబ్ధిదారులకు సీఎంసహాయ నిధి కింద మంజూరైన రూ.3.62 లక్షలు చెక్కును అందజేశారు. బీఆర్ఎస్ నాయకులు హీరురాథోడ్, అమీత్ కుమార్, వహీద్, బస్వారాజ్, కరణ్ రాజ్, గులాబ్‌సింగ్, మధు, దత్తరెడ్డి, శ్రీనివాస్, రత్నం, సుమన్, సత్తార్ పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

సదాశివపేట, జనవరి 19 : అసంఘటిత కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఏఐటీయూసీ మండల కార్యదర్శి శంకరప్ప అన్నారు. ఆదివారం స్థానిక సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అసంఘటిత కార్మికుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలు అందే విధంగా చూడాలని కోరారు. కేంద్ర హోం మంత్రి అమిత్‌షా అంబేద్కర్‌ను ఏకవచనంతో మాట్లాడుతూ అవమానపరచడం హేయమైన చర్య అని, వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు అనసూజ, సాదిక్ అలీ పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు సత్తా చాటాలి

సమావేశంలో మాట్లాడుతున్న బీసీ సంఘం నాయకులు హుగ్గెల్లి రాములు

జహీరాబాద్, జనవరి 19 : స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు అవకాశం వస్తే బీసీలు అధిక సంఖ్యలో పోటీ చేసి సత్తా చాటాలని బీసీ సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం జహీరాబాద్ పట్టణంలో ఏర్పాటు చేసిన బీసీ సంఘాల సమావేశంలో పలువురు బీసీ సంఘాల నేతలు మాట్లాడుతూ ప్రభుత్వం బీసీ కులగణన చేసిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 60 శాతం బీసీలు వారికి 50 శాతం రిజర్వేషన్లను కల్పించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో పోటీ చేసే బీసీ అభ్యర్థులను బీసీలంతా ఐక్యమత్యంగా ఉండి గెలిపించుకోవాలన్నా రు. ఈ సమావేశంలో బీసీ సంఘాల నాయకులు హుగ్గెలి రాములు, గొల్ల బాస్కర్, గడ్డం జనార్దన్, రాములు నేత, విజయ్ కుమార్, సంగప్ప, దాత్తత్రి, సందీప్, అంజయ్యగౌడ్, విఠల్‌గౌడ్, శంకర్‌సాగర్, రాజు, కిషన్, మల్లేశ్, భాస్కర్, మాణ య్య, రాజు, గోపాల్, బక్క య్య, మాణయ్య, తుకారం పరశురామ్, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ హయాంలోనే తుప్పలవాగుపై వంతెన మంజూరు

సంజీవన్‌రావుపేట్ తుప్పలవాగును సందర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నారాయణఖేడ్, జనవరి 19 : నారాయణఖేడ్ మండలం సంజీవన్ రావుపేట్ గ్రామ సమీపంలో గల తుప్పలవాగుపై బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే వంతెన మంజూరైందని సదరు కాంట్రాక్టు పనులు పొంగులేటి నర్సింహారెడ్డికి రావడంతో ఆయన తమ హయాంలో కాకుండా ఇప్పుడు పనులు ప్రారంభించారని మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి తెలిపారు. ఆదివారం మాజీ ఎమ్మెల్యే తుప్పలవాగును సందర్శించి మాట్లాడారు. సదరు వంతెనను తానే మంజూరు చేయించానని స్థానిక ఎమ్మెల్యే గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. ఆయన వెంట నా యకులు సాయిరెడ్డి, భూపాల్, పోచయ్య, శ్రీనివాస్, శంకర్‌రావు, అంజయ్య, యాదగిరి, సుధాములు ఉన్నారు.

పరామర్శ

నారాయణఖేడ్ మండలం హంగిర్గ(బి) గ్రామానికి చెందిన షేక్ రఫీక్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఆదివారం మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. నాయకులు రవీందర్‌నాయక్, శ్రీకాంత్, మాన్‌సింగ్, శివారెడ్డి, బాబుమియా, ప్రవీణ్, మనోహర్ తదితరులు ఉన్నారు.

గడ్డపోతారంలో అక్రమ పార్కింగ్‌తో ఇక్కట్లు

జిన్నారం (బొల్లారం), జనవరి 19 : జిన్నారం మండలం గడ్డపోతారంలో వాహనాలు అక్రమ పార్కింగ్ చేస్తుండటంతో వాహదారులకు తీవ్రమైన సమస్యలు ఎదురవుతున్నాయి. గడ్డపోతారం పారిశ్రామిక వాడలో రోడ్లపై అడ్డదిడ్డంగా పార్కింగ్ చేస్తున్నారు. ముఖ్యంగా ద్విచక్రవాహనాలు ఎక్కడంటే అక్కడ పార్కింగ్ చేస్తుండటంతో సమస్యలు తీవ్రరూపం దాలుస్తున్నాయి. పరిశ్రమల్లో ద్విచక్రవాహనాలకు పార్కింగ్ స్థలం ఇవ్వకపోవడంతో పాటు వాహనాలను లోపలికి అనుమతి ఇవ్వకపోవడంతో సమస్యలు తీవ్రరూపం దాలుస్తున్నాయి. రోడ్లపై ఇరు పక్క ద్విచక్రవాహనాలు నిలుపుతుండటం భారీ వాహనాల రాకపోకలకు సమస్యగా మారింది. రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ట్రాఫిక్ అధికారులు తగు చర్యలు తీసుకుని వాహనాల పార్కింగ్‌ను క్రమబద్ధీకరించాలని కార్మికులు, స్థానికులు కోరుతున్నారు.

సైబర్ నేరాలపై అవగాహన ఉండాలి

రామచంద్రాపురం, జనవరి19 : సైబర్ నేరాలపై గేటెడ్ కమ్యూనిటీవాసులకు సైబర్ సెక్యూరిటీ విభాగం అధికారులు అవగాహన కల్పించారు. ఆదివారం తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఉస్మాన్‌నగర్‌లో ఉన్న రాజపుష్ప గ్రీన్‌డే క్లబ్ హౌస్‌లో సైబర్ నేరాలపై అవగాహన సదస్సుని ఏర్పాటు చేశారు. సైబర్ నేరాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సైబర్ సెక్యూరిటీ విభాగం డీఎస్పీలు సూర్యప్రకాశ్, హరికిషన్, కేవీఎన్ ప్రసాద్, వేణుగోపాల్‌రెడ్డి సూచించారు. కార్యక్రమంలో టీనా అధ్యక్షుడు రమణ పాల్గొన్నారు.

పాల బిల్లులు చెల్లించాలని రైతుల ఆందోళన

కంగ్టి, జనవరి 19 : విజయడెయిరీ పాల బిల్లులు చెల్లించాలని కోరుతూ ఆదివారం మండలంలోని ఆయాగ్రామాలకు చెందిన రైతులు తడ్కల్ లో ఆందోళన చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల కేవలం కొద్దిపాటి డబ్బులు మాత్ర మే వచ్చాయని ఇంకా రూ.25 లక్షల వరకు బిల్లులు రావాలని వారు డిమాండ్ చేశారు. బిల్లుల కోసం అధికారులకు అడిగితే పొంతన లేని సమాధానం ఇస్తున్నారని పేర్కొన్నారు. రైతులకు రావాల్సిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని హెచ్చరించారు. తడ్కల్-పిట్లం రోడ్డుపై పాలను పారబోసి నిరసన వ్యక్తం చేశారు.

తడ్కల్‌లో నిరసన వ్యక్తం చేస్తున్నరైతులు

ఘనపురం ప్రాజెక్టుకు జలకళ

నీటితో కళ కళ లాడుతున్న ఘనపురం ఆనకట్ట

పాపన్నపేట, జనవరి 19 : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏడుపాయల వనదుర్గామాత ఆలయ సమీపంలోని వనదుర్గా ప్రాజెక్టు(ఘనపురం ఆనకట్ట) జలకళను సంతరించుకుంది. ఆనకట్ట పరిధిలోని యాసంగి సాగుకోసం ఈనెల 15న సింగూర్ ప్రాజెక్టు నుంచి 350 ఎంసీఎఫ్‌టీల నీటిని దిగువకు విడుదల చేశారు. దీంతో ఆ నీళ్లు ఆదివారం ప్రాజెక్టుకు చేరడంతో ప్రాజెక్టు జలకళను సంతరించుకుంది. ఈ నీటిని పొలాల సాగుకోసం మహబూబ్ నహర్, ఫతేనహర్ కాల్వ ల ద్వారా విడుదల చేయనున్నట్లు నీటిపారులదల శాఖ ఏఈ విజయ్‌కుమార్ తెలిపారు.

ప్రాణాలను మింగుతున్న హైవే

ఎమిదేండ్లలో 35 మందికి పైగా మృతి

- పట్టించుకోని అధికారులు
- ప్రాణాలను కాపాడాలంటున్న ప్రజలు

కోహీర్ మండలంలోని దిగ్వాల్‌లో ప్రమాదకరంగా ఉన్న 65వ జాతీయ రహదారి

కోహీర్, జనవరి 19 : రోడ్డు ప్రమాదాలకు నిలయంగా మారింది 65వ జాతీయ రహదారి. నిత్యం ప్రమాదాలు చోటుచేసుకుని ప్రజల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలంలో ఎనిమిదేండ్ల కింద 65వ జాతీయ రహదారిని నాలుగు లేన్లుగా విస్తరించారు. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో సంగారెడ్డి నుంచి మహారాష్ట్రలోని షోలాపూర్ వరకు జాతీయ రహదారి పనులను చేపట్టారు. కానీ, దిగ్వాల్, కొత్తూర్(డి), చింతల్‌ఘాట్ గ్రామాల జాతీయ రహదారి పనులు అర్ధాంతరంగా నిలిచి పోయాయి. జాతీయ రహదారి సమీపంలోని ప్రతి గ్రామంలోనూ వంతెనను నిర్మించాల్సి ఉన్నా దిగ్వాల్ గ్రామంలో మాత్రం అమలుకు నోచుకోలేదు. నామ మాత్రపు పనులు చేసి చేతులు దులుపుకొన్నారు. దీంతో రోడ్డు ప్రమాదాలు అనివార్యమయ్యాయి. ఈ రహదారి గుండా వేల సంఖ్యలో వాహనాలు తిరుగుతుంటాయి. ప్రయాణికులు తమ ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని రోడ్డును దాటాల్సిన పరిస్థితి ఏర్పడింది. ముంబయి, షోలాపూర్, గుల్బర్గా, బీదర్, హైదరాబాద్, షిర్డీ, తదితర దూర ప్రాంతాలకు వెళ్లే వాహనాలు గంటకు వంద కిలోమీటర్ల కంటే వేగంతో వెళ్తుంటాయి. వాహనాలు వెళ్తున్న సమయంలో కొద్దిగా ఏమాత్రం ఏమరుపాటు అయినా ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. ఎనిమిదేండ్లలో 35 మందికి పైగా రోడ్డు ప్రమాదాల్లో మృత్యువాత పడ్డారంటేనే తెలుస్తున్నది ఇక్కడ ఎంత భయానక పరిస్థితి ఉందో అర్థం చేసుకోవడానికి. గతంలో మాజీ ఎంపీ బీబీ పాటిల్, మాజీ మంత్రి ఫరీదుద్దీన్ మూడేండ్ల కింద దిగ్వాల్, కొత్తూర్ గ్రామాల్లో పర్యటించి రోడ్డు ప్రమాదాలు జరిగే స్థలాలను పరిశీలించారు. దిగ్వాల్ గ్రామంలో వంతెన నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తామని ప్రజలకు హామీనిచ్చారు. ప్రమాదాల నివారణ, వేగం నియంత్రణ కోసం రహదారిపై డ్రమ్ములను ఏర్పాటు చేశారు. కానీ అతి వేగంగా వెళ్లే వాహనాలు వాటిని కూడా ఢీకొంటున్నాయి.

ప్రాణాలను పట్టించుకొని ప్రభుత్వం

కోహీర్ మండలంలోని దిగ్వాల్, కొత్తూర్, వెంకటాపూర్, కవేలి, మద్రి జాతీయ రహదారిపై గత ఎనిమిదేండ్లలో వేర్వేరు ప్రమాదాల్లో 35 మందికి పైగా చనిపోయారు. పలు గ్రామాల కార్మికులు స్థానిక పరిశ్రమల్లో పనులు చేసేందుకు వెళ్తుంటారు. అక్కడ పనులు ముగించుకొని రాత్రుల్లో తిరిగి తమ ఇండ్లకు వస్తుంటారు. కానీ సరైన రహదారి నిర్మాణం లేక ప్రమాదాలు భారీగా జరుగుతున్నాయి. ఇంతమంది ప్రాణాలు పోయినా ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదు. కష్టజీవుల ప్రాణాలు పోతే తమకేమిటి అనే విధంగా వ్యవహరిస్తున్నది. రోడ్డు ప్రమాదాలకు రైతులు కూడా భయపడి తమ వద్ద ఉండే మేకలు, గొర్రెలు, బర్రెలను తక్కువ ధరకే అమ్మేసుకున్నారు. జాతీయ రహదారి పక్కన ఉన్న ఆయా గ్రామాల ప్రజలు రోడ్డును దాటాలంటే జంకుతున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి తమ ప్రాణాలను కాపాడాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

దిగ్వాల్‌లో వేగాన్ని నియంత్రించేందుకు డ్రమ్ముల ఏర్పాటు

ప్రాణాలను కాపాడాలి

దిగ్వాల్‌లో ఎల్లప్పుడూ రోడ్డు ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. రోడ్డు దాటాలంటే చాలా కష్టంగా ఉంటుంది. వాహనాలు స్పీడ్‌గా ఉన్నప్పుడూ యాక్సిడెంట్ అయితే మాత్రం మనిషి అంతదూరంలో పడి తునకలు కావాల్సిందే. ఎనిమిదేండ్లు గడిచినా ఇంత వరకు సర్వీస్ రోడ్డును కూడా పూర్తి చేయలేదు. పనులన్నీ పూర్తి చేసి ప్రజల ప్రాణాలను కాపాడాలి.

- ప్రవీణ్‌కుమార్, దిగ్వాల్ వాహనదారుడు

వంతెనను నిర్మించాలి

ఈ రోడ్డును దాటాలంటే భయమేస్తున్నది. రోడ్డుపై జరుగుతున్న ప్రమాదాలకు బయపడి ఎంతో మంది రైతులు తమ మేకలు, గొర్రెలు, బర్రెలను అమ్మేశారు. వంతెన నిర్మిస్తేనే ప్రజల ప్రాణాలు మిగులుతాయి. లేకపోతే ఇంకా ఎంతమంది చస్తారో తెలియడం లేదు. అధికారులు ఆలోచించి ప్రజల ప్రాణాలను కాపాడేందుకు మంచి నిర్ణయం తీసుకోవాలి.

-సిద్దేశ్వర్, దిగ్వాల్ వాహనదారుడు

ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదగాలి

పోతారం(ఎస్)లో తాగునీటి సరఫరా నల్లాలైన్‌ను ప్రారంభిస్తున్న మంత్రి పొన్నం

హుస్నాబాద్‌రూరల్, జనవరి 19: ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదగాలని రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణాశాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆదివారం మండలంలోని పోతారం(ఎస్)లోని శుభంగార్డెన్స్‌లో జరిగిన సిద్దిపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆర్యవైశ్యులు ఒక వైపు వ్యాపారం చేస్తూ సమాజ సేవలో పాలు పంచుకుంటూనే రాజకీయంగా ఎదగాలన్నారు. అనంతరం మండలంలోని పోతారం(ఎస్), పొట్లపల్లి, మాలపల్లి, తోటపల్లి, కూచనపల్లి తదితర గ్రామాల్లో పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. అంతకు ముందు మహాసముద్రం గండి వద్ద నిర్వహించిన కరీంనగర్ కశ్మీర్‌గడ్డ వాకర్స్ అసోసియేషన్ 24వ వార్షికోత్సవ సభకు మంత్రి హాజరయ్యారు. కార్యక్రమాల్లో ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ, కోశాధికారి కొండ్లె మల్లికార్జున్, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్‌పర్సన్ కల్వ సుజాత, మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు ఉప్పల శారద, ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యదర్శి గంప శ్రీనివాస్, నవీన్, త్నాకర్, మున్సిపల్ చైర్‌పర్సన్ రజితావెంకన్న, వైస్‌చైర్‌పర్సన్ అయిలేని అనిత తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

క్యాలెండర్ ను ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్, నాయకులు

అందోల్, జనవరి 19 : నూతన సంవత్సర ప్రత్యేక క్యాలెండర్‌ను మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్, డీసీసీబీ మాజీ వైస్ చైర్మన్ జైపాల్ రెడ్డి ఆదివారం ఆవిష్కరించారు. జోగిపేటలో బీఆర్ఎస్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి క్యాలెండర్‌ను ఆవిష్కరించి పార్టీ శ్రేణులకు అందజేశారు. అంతకు ముందు మాజీ ఎంపీపీ హెచ్ రామాగౌడ్ అన్న గారి కుమారుడు జోగిపేట బీఆర్ఎస్ నాయకుడు ప్రసాద్ గౌడ్ దశ దిన కర్మ లో పాల్గొని నివాళులర్పించారు.

యువకుడు ఆత్మహత్య

రామచంద్రాపురం,జనవరి19 : లండన్ వెళ్లేందుకు వీసా రాకపోవడంతో మనస్తాపం చెంది యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆర్సీపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిసిన వివరాల ప్రకారం.. సంగారెడ్డిలోని మురళీధర్‌రావు కుమారుడు ప్రశాంత్(27) డిగ్రీ పూర్తిచేశాడు. లండన్‌కి వెళ్లాలనే కోరికతో వీసా ప్రయత్నాలు చేస్తున్నాడు. అతనికి వీసా రిజెక్ట్ కావడంతో పాటు ఆర్థిక ఇబ్బందులు తోడయ్యాయి. దీంతో తీవ్ర మనస్తాపానికి గురై బైక్‌పైన సంగారెడ్డి నుంచి భారతీనగర్ డివిజన్ పరిధిలోని ఇక్రిశాట్ ఫెన్సింగ్ ఏరియా బ్యాక్‌సైడ్ రైల్వే ట్రాక్ దగ్గర్లోకి వెళ్లి ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకున్నాడు. అతను బైక్‌పైన స్పీడ్ గా వెళ్తున్న విషయాన్ని ఇక్రిశాట్‌లోని గార్డ్ చూశాడు. ఆ తర్వాత పది నిమిషాలకు గార్డ్ మళ్లీ చూసే సరికి మంటలు అంటుకొని ఉన్న విషయాన్ని గార్డ్ గ్రహించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఆత్మహత్యకు ముందు తన సోదరుడు సాయిచందుకి సారీ అన్న.. ఎవరిది తప్పులేదు.. మిస్ యూ అన్న అంటూ మెసేజ్ పెట్టి లోకేషన్ షేర్ చేశాడు. అది చూసిన సాయిచంద్ వెంటనే లొకేషన్ వద్దకు బయలుదేరాడు. ఇటు పోలీసులు, అటు అతడి సోదరుడు వచ్చే సరికి ప్రశాంత్ పూర్తిగా కాలిపోయి మృతిచెందడంతో పోస్టుమార్టం నిమిత్తం పటాన్‌చెరు ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మృతుడి సోదరుడు సాయిచందు ఫిర్యాదు మేరకు ఎస్సై నారాయణగౌడ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

మునిపల్లి,జనవరి 19 : రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని బీఆర్ఎస్ నాయకులు పైతర సాయికుమార్, గొడిగామా శివశంకర్, మంతూర్ శశికుమార్ అన్నారు. ఆదివారం నాడు మునిపల్లి మండలం పీఎస్ఆర్ గార్డెన్‌లో బీఆర్ఎస్ మండల సమావేశంలో వారు మాట్లాడారు. ఒకే విడతలో రుణ మాఫీ చేస్తామని చెప్పి నాలుగు విడతలుగా సగమే రుణ మాఫీ చేయడం రైతులను దగా చేయడమే అవుతుందన్నారు.నాలుగో విడత డబ్బులు ఇప్పటికి బ్యాంకులో జమ కాక పోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఉపాధ్యక్షులు భాస్కర్,శేఖర్, నాయకులు పెదలోడి వెంకటేశం,కుత్బోద్దీన్,పైతర మొగులయ్య,మౌలానా, మల్లేశం, చిన్న వీరయ్య స్వామి,మొగులయ్య, దుర్గయ్య,బక్కన్న, మాజీ సర్పంచ్‌లు, నేతలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మండల సమావేశంలో పాల్గొన్న నాయకులు,కార్యకర్తలు

మంత్రి ఆకస్మిక పర్యటన

వసతి గృహాల్లో చేపడుతున్న పనులపై ఆరా

కస్తూర్బా విద్యార్థులతో కలిసి ప్రాంగాణం పరిశీలిస్తున్న దామోదర రాజనర్సింహ

పుల్కల్, జనవరి 19 : వసతి గృహాల్లో చేపట్టిన పనుల్లో నాణ్యత లోపిస్తే సహించేది లేదని మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. ఆదివారం మండల కేంద్రం పుల్కల్‌లో పర్యటించి పలు వసతి గృహాలను మంత్రి ఆకస్మిక తనిఖీ చేశారు. మంత్రి వస్తున్న విషయం ఎవరికీ తెలియక పోవడంతో అధికారులు ఒక్కసారిగా ఉలిక్కి పడ్డారు. వసతి గృహాల్లో కస్తూర్బా, బాలుర గురుకుల పాఠశాల,ఆదర్శ పాఠశాలలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. ముందుగా కస్తూర్బా బాలికల పాఠశాలలో చేపట్టిన నిర్మాణ పనులను మంత్రి పరిశీలించారు. అనంతరం మంత్రి కి అధికారులు, కాంట్రాక్టర్లు పనుల పురోగతిపై వివరించారు. సమస్యలు తమ దృష్టికి తీసుకు రావాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం మండల కేంద్రంలో ఉన్న సరస్వతీ దేవాలయాన్ని సందర్శించి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మంత్రి వెంట ఆర్డీవో పాండు, ఉప తహసీల్దార్ కిరణ్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు దుర్గారెడ్డి, నాయకులు రాంచంద్రారెడ్డి, లక్ష్మారెడ్డి, గోవర్ధన్, మల్లారెడ్డి, బోయిని శ్రీనివాస్, యూత్ అధ్యక్షుడు ఉదయ్ కుమార్, వెంకట్ రెడ్డి, సాజీద్ తదితరులు ఉన్నారు.

అందోల్‌లో పలు పాఠశాలలు ఆకస్మిక తనిఖీ

అందోల్. జనవరి 19 : విద్యా రంగంలో అందోల్ మొదటి స్థానంలో ఉంచాలన్నదే తన లక్ష్యమని మంత్రి దామోదరరాజనర్సిహ అన్నారు. ఆదివారం అందోల్‌లోని సాంఘిక సంక్షేమ వసతీ గృహం,కేజీబీవీ, పాలిటెక్నిక్ కళాశాలలను ఆకస్మికంగా తనిఖీచేశారు. తరగతి గదులు ఇతర నిర్మాణాలు పరిశీంచి పనులు త్వరగా పూర్తి చేసేలా చూడాలన్నారు. ఆర్డీవో పాండు, స్టేట్‌మార్కుఫెడ్ డైరెక్టర్ జగన్మోహన్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, కౌన్సిలర్ రేఖాప్రవీణ్ ఉన్నారు.

అపూర్వ సమ్మేళనం

పుల్కల్ : పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

పుల్కల్, జనవరి 19 : మండల కేంద్రమైన పుల్కల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1991-92లో పదో తరగతి చదివిన విద్యార్థులు అపూర్వ సమ్మేళనాన్ని ఆదివారం మండల పరిధిలో ని బస్వాపూర్ ఎఎస్ గార్డెన్‌లో ఘనంగా నిర్వహించారు. గురువులకు సన్మానించి మొమెంటోను అందజేశారు.

అందోల్‌లో..

అందోల్, జనవరి 19 : అందోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2000-2001 లో పదో తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా జరుపుకొన్నారు. ఉపాధ్యాయులను సన్మానించారు.

అందోల్: సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు

అతివేగంగా టిప్పర్లు నడిపే డ్రైవర్లపై కఠిన చర్యలు

పటాన్‌చెరు, జనవరి 19 : అతివేగంగా టిప్పర్లను నడిపించే డ్రైవర్లపై నిఘా పెట్టి కఠిన చర్యలు తీసుకుంటామని పటాన్‌చెరు ఇన్‌స్పెక్టర్ వినాయక్‌రెడ్డి హెచ్చరించారు. ఆదివారం పటాన్‌చెరు మండలం లక్డారం గ్రామ పరిధిలోని క్రషర్లకు నడిపే టిప్పర్ వాహన డ్రైవర్లతో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకుని అవగాహన నిర్వహించారు. పోలీసు అధికారులు, టిప్పర్ల యజమానులు, డ్రైవర్లు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

కొండపాక(కుకునూరుపల్లి), జనవరి 19 : ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కుకునూరుపల్లి ఎస్సై శ్రీనివాస్ అన్నారు. ఆదివారం జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా తిమ్మారెడ్డిపల్లి శివారులోని కొమురవెల్లి కమాన్ వద్ద వాహనదారులకు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనల గురించి అవగాహన కల్పించారు.

అర్హులను గుర్తించాలి

కవేలిలో సర్వేను పరిశీలిస్తున్న ఆర్డీవో రాంరెడ్డి

కోహీర్, జనవరి 19 : రైతుభరోసా, రేషన్‌కార్డులను అర్హులకు మాత్రమే అందించాలని ఆర్డీవో రాంరెడ్డి ఆదేశించారు. ఆదివారం మండలంలోని కవేలిలో రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో చేపట్టిన సర్వేను ఆయన పరిశీలించారు. సర్వే పూర్తి చేసి గ్రామసభల్లో అర్హులను ప్రకటించాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ బాలశంకర్, ఏవో నవీన్‌కుమార్, ఏఈవో శ్రీనివాస్, మాన్‌సింగ్, తదితరులు ఉన్నారు.

ఆధ్యాత్మిక సేవలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి

జహీరాబాద్, జనవరి 19 : ఆధ్యాత్మిక సేవలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని, సమాజ సేవకు ప్రాధాన్యం ఇవ్వాలని మెదక్ జిల్లాలోని రంగంపేట పీఠాధిపతి మాధవనాంద సరస్వతీ మహరాజ్ అన్నారు. ఆదివారం న్యాల్‌కల్ మండలంలోని రేజింతల్ సిద్ధివినాయక ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆనంతరం ఆలయ అవరణలో లక్షపుష్పార్చన, మహారుద్ర పారయణం, లక్ష్మోదక హవనం తదితర కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమానికి కర్ణాటకతో పాటు ఉమ్మడి మెదక్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఆలయ కమిటీ సభ్యులు, వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.

ఉచిత ధ్యాన శిక్షణ

కల్హేర్, జనవరి 19 : చెంచలముగా వ్యవహరించే మనస్సును నిశ్చల స్థితిలోకి రావాలంటే శ్వాస మీద ధ్యాస సాధన చేయడంతో ఏకాగ్రత వస్తుందని, దీంతో మన ప్రవర్తన మార్పు వస్తుందని బ్రహ్మర్షి తటపర్తి వీరరాఘువరావు తెలిపారు. ఆదివారం నిజాంపేట్ మండలం బాచేపల్లి గ్రామ శివారులోని రాధాస్వామి సత్సంగ్ ఆశ్రమంలో ఉచిత ధ్యాన శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధనం సంపాదించిన వారు గొప్పవారు కాదని జ్ఞానం సంపాదించుకున్న వారే గొప్పవారన్నారు. సంగారెడ్డి, కామారెడ్డి జిల్లాల నుంచి అధిక సంఖ్యలో విచ్చేశారు.

సఫాయి కార్మికుడు మృతి

రాయపోల్, జనవరి 19 : రాయపోల్ గ్రామ పంచాయతీ పారిశుధ్యకార్మికుడు దయ్యాల నర్సయ్య (55) అదివారం అనారగ్యోంతో మృతి చెందడం కుటుంబలో తీవ్ర విషాదం నింపింది.గ్రామ పంచాయతీ కార్మికునిగా విధులు నిర్వహిస్తు పరిసరాల పరిశుభ్రత కోసం నిత్యం నర్సయ్య ఎంతో కృషి చేసేవాడని ఆయన మృతి చెందడంతో గ్రామస్తులు విచారం వ్యక్తం చేశారు. రెండు రోజుల నుంచి అనారోగ్యం తో బాధపడుతుండగా కుటుంబ సభ్యులు గజ్వేల్ దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ విషమించి ఆదివారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడికి భార్యతో పాటు వివాహమైన ఇద్దరు కూతు ర్లు ఉన్నారు. బాధిత కుటుంబాన్ని అదుకోవాలని గ్రామస్తులు కోరారు.

ఆలయంలో చోరీ

కోహీర్, జనవరి19 : మండలంలోని దిగ్వాల్ గ్రామ కాశీ విశ్వేశ్వర పుణ్యక్షేత్రంలో చోరీ జరిగిందని ఆలయ నిర్వాహకుడు శంకరయ్యస్వామి ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆలయంలోని హుండీని పగులగొట్టి నగదుతో పాటు రూ.20 వేల విలువైన బంగారు నగలను దోచుకెళ్లారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎస్సై గోపతి సతీశ్ సంఘటన స్థలాన్ని సందర్శించారు. క్లూస్ టీమ్ ఆధ్వర్యంలో వేలి ముద్రలను సేకరించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

గ్రీన్ అండ్ సీడ్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా శంకర్‌పాటిల్

జహీరాబాద్, జనవరి 19 : జహీరాబాద్ పట్టణ గ్రీన్ అండ్ సీడ్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా శంకర్‌పాటిల్ ఎన్నికయ్యారు. ఆదివారం పట్టణంలో ఏర్పాటు చేసిన గ్రీన్ అండ్ సీడ్స్ అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మరోసారి ఆయనను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకం ఉంచి గ్రీన్ అండ్ సీడ్స్ అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

ఓపెన్ స్కూల్ వరం

అందోల్,జనవరి 19 : ఓపెన్ స్కూల్ స్కూల్ వరం లాంటిదని ఓపెన్ స్కూల్ జిల్లా కో-ఆర్డినేటర్ వెంకటస్వామి అన్నారు. ఆదివారం ప్రభుత్వ జూనియర్ కళాశాల జోగిపేట నందు జరుగుతున్న ఓపెన్ స్కూల్ తరగతులను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థి, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. అసిస్టెంట్ కో ఆర్డినేటర్ విఠల్, అధ్యాపకులు శ్రీనివాస్, యాదు, ఖధీర్ పాల్గొన్నారు.

కొల్లూరులో రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీలు

రామచంద్రాపురం, జనవరి 19 : తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని కొల్లూర్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీలను నిర్వహించారు. ఆర్చరీ పోటీల్లో వివిధ ప్రాంతాల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు. జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆర్చరీ పోటీలకు రాష్ట్ర ఆర్చరీ అసోసియేషన్ అధ్యక్షుడు రాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆర్చరీలో ఇండియ న్ రౌండ్, రీకర్వ్, కాంపౌండ్ మొదలగు విభాగాల్లో క్రీడాకారులకు పోటీలను నిర్వహించారు. రాష్ట్రస్థాయిలో ఎంపికైన క్రీడాకారులు ఫిబ్రవరి 10 నుంచి 17 తేదీలో పశ్చిమ బెంగాల్‌లో జరుగనున్న జాతీయ స్థాయి పోటీల్లో రాష్ట్రం నుంచి క్రీడాకారులు పాల్గొంటారని రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షుడు టి.రాజు తెలిపారు. అనంతరం విజేతలకు నిర్వాహకులు ట్రోఫీలు, సర్టిఫికెట్ల ను అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్ర ధాన కార్యదర్శి అరవింద్ కుమార్, కోశాధికారి సత్యప్రసాద్, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ప్రెసిడెంట్ భీమ్ సేన్, ఉపాధ్యక్షుడు ప్రణయ్ కుమార్, ప్రిన్సిపాల్ వసంత తదితరులు పాల్గొన్నారు.